
13-03-2025
గురువారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 173 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి

# రైతులే ఆత్మ అభివృద్ధే లక్ష్యం



- 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి చేసి దేశంలోనే రికార్డు
- ప్రభుత్వం సామాజిక న్యాయం సంక్షేమానికి కట్టుబడి ఉంది
- తెలంగాణ భౌగోళిక ప్రాంతమే కాదు ఒక భావోద్వేగ ప్రాంతమని
- స్థిరత్వం, దృఢసంకల్పానికి గుర్తు తెలంగాణ
- గేమ్‌ఛేంజర్‌గా నిలిచిన మహాలక్ష్మి పథకం
- ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**జయభేరి, హైదరాబాద్, మార్చి 12 :**
మా ప్రభుత్వం సామాజిక న్యాయం సంక్షేమానికి కట్టుబడి ఉందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ తెలిపారు. అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు వేస్తోందని ప్రశంసించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రసంగించారు. తెలంగాణ భౌగోళిక ప్రాంతమే కాదని, ఒక భావోద్వేగ ప్రాంతమని, స్థిరత్వం, దృఢసంకల్పానికి గుర్తు తెలంగాణ అని, 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పతి చేసి దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని ప్రశంసించారు.
తెలంగాణకు రైతులే ఆత్మ అని, వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ప్రజల కోసం నిరంతరం శ్రమించే వాళ్లే అన్నదాతలు అని జిష్ణదేవ్ వర్మ కొనియాడారు.తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉందని, రైతులకు మద్దతివ్వడం వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే తమ బాధ్యత అని, దేశంలోనే అత్యధికంగా ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని తెలియజేశారు. రైతులకు రుణమాఫీ చేశామని, ఇదే రైతుల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 25.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని, ఎకరానికి రూ.12 వేల చొప్పున రైతులకు అందిస్తున్నామని, రైతు నేస్తం అమలు చేస్తున్నామని, వరకి

...మిగతాది 2 లో




"బిడ్డా..
కొలువు వచ్చిందా!?"
అని ఆశగా అడిగే తల్లికి...
"అమ్మా... నీ రక్తం
చెమటగా మార్చి చేసిన
త్యాగం ఫలించిందే"
అని నువ్వు చెప్పినప్పుడు
అమ్మ కళ్లలో ఉప్పొంగే
ఆనందం...
ముఖ్యమంత్రిగా నాకు దక్కే
గొప్ప సంతృప్తి....

# ప్రజా ప్రభుత్వంలో కొలువుల పండుగ

**జయభేరి, హైదరాబాద్, మార్చి 12:**
మ ప్రభుత్వంలో విద్యాశాఖకు తొలి ప్రాధాన్యత ఇచ్చామని.. ప్రభుత్వ ఏర్పాటులో నిరుద్యోగుల కృషి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్, రవీంద్రభారతిలో జూనియర్ లెక్చరర్లకు సీఎం ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.1292 జూనియర్ లెక్చరర్స్, 240 పాలిటెక్నిక్ లెక్చరర్స్ పోస్టులకు సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. '12 ఏళ్ల మీ యుక్త వయస్సు వృథా అయ్యింది. నిరుద్యోగ సమస్య తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసేలా చేసింది. తెలంగాణ వచ్చాక నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతోందని యువత భావించింది. మొదటి సంవత్సరంలోనే 50 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిన రాష్ట్రం తెలంగాణ ఒక్కటే. దేశ ఆర్థిక పురోగతి విద్యా రంగంతోనే సాధ్యం. విద్యారంగానికి రూ.21,650 నిధులు కేటాయించాం. ఇప్పటి వరకు 57,946 ఉద్యోగ నియామకాలు చేపట్టామని గర్వంగా చెబుతున్నా' అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.'ఒక కుటుంబంలో ఉద్యోగం వస్తే వారి భవిష్యత్తు తరాలలో కూడా మార్పు వస్తుంది. విద్యలో తెలంగాణ చిట్ట చివరి నుంచి మూడో స్థానంలో ఉంది. ఇది ఆందోళనకరం, అవమానకరం. 25 ఏళ్ల లోకి ఉద్యోగం చేరాల్సింది.. 35 ఏళ్లు వచ్చే వరకు ఉద్యోగంలోకి చేరుతున్నారు. ఈ నష్టం మీది కాదు. తెలంగాణకు

...మిగతాది 2 లో

# ఇంకెన్నాళ్లూ.. కూటమి నాటకాలు

**జయభేరి, రాయచోటి, మార్చి 12:**
మాయ మాటలు చెబుతూ కూటమి ప్రభుత్వం ఇంకెన్నాళ్లు నాటకాలు ఆడుతూ ప్రజల్ని మోసం చేస్తుందంటూ వైసీపీ శ్రేణులు కదం తొక్కాయి .బుధవారం అన్నమయ్య జిల్లా రాయచోటిలో వైకాపా ఆధ్వర్యంలో యువత పోరు కార్యక్రమం నిర్వహించారు. యువత పోరు లో ప్రభుత్వాన్ని నిగ్గదీసి వైసిపి నాయకులు పలు ప్రశ్నలను ప్రశ్నించారు. కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు , ఎంఎల్ఏ ఆకేపాటి అమరనాథ రెడ్డి, తంబల్లపల్లె ఎంఎల్ఏ పెద్దిరెడ్డి ద్వారక నాథ రెడ్డి, కోడూరు మాజీ ఎంఎల్ఏ కొరముట్ల శ్రీనివాసులు, పీలేరు ఎంఎల్ఏ చింతల రామచంద్రా రెడ్డి, మదనపల్లె నియోజక వర్గ

...మిగతాది 2 లో





# ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు నోటీసులు


2 లో

# సభలో చర్చకు రండి
## సమాధానాలతో రావాలి



**జయభేరి, హైదరాబాద్, మార్చి 12 :**
అసెంబ్లీ సమావేశాలు కనీసం 20 రోజులు జరపాలని బీఏసీలో డిమాండ్ చేశామని తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. ప్రశ్న పత్రాలు లీక్ అయినట్లు.. అసెంబ్లీ ముందే లీక్ అవటంపై అభ్యంతరం తెలిపామన్నారు. బీఏసీ సమావేశం తర్వాత హారీష్‌రావు చిట్ చాట్ లో మాట్లాడుతూ..ప్రతిపక్షాలకు మైక్ ఇవ్వొద్దని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను బుల్డోజ్ చేస్తున్న విషయాన్ని

...మిగతాది 2 లో



# జగన్ పై బాబు సెటైర్లు

**జయభేరి, విజయవాడ, మార్చి 12 :**
ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా మహిళలను దృష్టిలో పెట్టుకుని చేస్తున్నట్లు తెలిపారు సీఎం చంద్రబాబు. టీడీపీతో మహిళా సాధికారిత ప్రారంభమైందన్నారు. ఈ విషయాన్ని తాము మాటల్లో చెప్పడం లేదని, చేతుల్లో చూపించామన్నారు. ఈ క్రమంలో మాజీ సీఎం జగన్‌పై సెటైర్లు వేశారు. తల్లి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వని వ్యక్తి గతంలో సీఎంగా ఉన్నారని గుర్తు చేశారు ముఖ్యమంత్రి. తాను విమర్శించాలని అనుకోవడం లేదన్నారు. ఇచ్చిన వాటాలపై కోర్టుకు వెళ్లి తాను ఇవ్వనని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## రైతులే ఆత్మ అభివృద్ధే లక్ష్యం

రూ.500 చొప్పున బోనస్ ఇస్తున్నామని, రైతుల కోసం వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణి కల్పిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ వివరించారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి అధికారికంగా విశిష్ట గుర్తింపు ఇచ్చాం. 25.35 లక్షల మంది రైతులకు రూ.20,616 కోట్లు లబ్ధి చేకూర్చేలా రూ.2 లక్షల వరకు రుణ మాఫీని అమలు చేసింది. ఎకరాకు రూ.12 వేలు రైతులకు పంట ఆర్థిక సాయం అందించాం. కృష్ణా జలాలలో న్యాయపరంగా తెలంగాణ వాటా దక్కించుకునేందుకు కృష్ణా జలాల ట్రిబ్యునల్ 2 సమక్షంలో వాదనలు వినిపించారు. మహాలక్ష్మి పథకం గేమ్ ఛేంజర్ గా మారింది. మహిళలకు 149.63 లక్షల ఉచిత బస్సు ట్రిప్పులను కల్పించి.. వారికి ప్రయాణం ద్వారా రూ.5005 కోట్లు ఆదా చేసింది. ఇందిరా మహిళా శక్తి మిషన్ ద్వారా మహిళలకు లక్ష కోట్ల ఆర్థిక సహాయం అందించి మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రగతి వైపు తెలంగాణ అడుగులు వేస్తోందన్న గవర్నర్, రాష్ట్రానికి రైతులే ఆత్మగా వర్ణించారు. ప్రజల కోసం నిరంతరం శ్రమించే వాళ్లే అన్నదాతలు అభివృద్ధిలో వారి భాగస్వామ్యం ఉందన్నారు. దేశంలో అత్యధికంగా ధాన్యం పండిస్తున్న తెలంగాణ అని చెబుతూ అన్నదాతలకు రుణమాఫీ చేశామన్నారు. దాదాపు 23.35 లక్షల మంది కర్షకులకు ప్రయోజనం కల్పించామని, మా ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విద్యా రంగాన్ని కీలక బాధ్యతగా తీసుకుని ముందుకు సాగుతోందన్నారు. గవర్నర్ ప్రసంగంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అభ్యంతరం వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఆందోళన మధ్యే గవర్నర్ ప్రసంగం సాగింది. గవర్నర్ ప్రసంగం తర్వాత ఉభయ సభలను గురువారం నాటికి వాయిదా పడ్డాయి. గురువారం సభలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చ జరుగుతుంది. శుక్రవారం హోలీ సందర్భంగా అసెంబ్లీకి సెలవు. 15న ధన్యవాద తీర్మానంపై చర్చ కంటిన్యూ కానుంది. 17న ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధతపై చర్చ జరగనుంది. అలాగే 18న బీసీ కుల గణన, రిజర్వేషన్లపై చర్చ నిర్వహించనున్నారు. 19న వార్షిక బడ్జెట్‌ను ప్రవేశ పెట్టనున్న ప్రభుత్వం. 21న బడ్జెట్ పై చర్చ జరగనుంది. ఈనెల 29 వరకు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు కొనసాగనున్నాయి.

## ప్రజా ప్రభుత్వంలో కొలువుల పండుగ

జరిగిన నష్టం ఇది. మా ప్రభుత్వంలో విద్యాశాఖకు మా ప్రభుత్వంలో తొలి ప్రాధాన్యత ఇచ్చాం. ప్రభుత్వ ఏర్పాటులో నిరుద్యోగుల కృషి ఉంది' అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 'ఇంతకుముందు న్యాయస్థానాల్లో ఏళ్లుగా కేసులు వాయిదా పడుతూ వచ్చాయి. న్యాయ స్థానాల్లో చిక్కుముడులు విప్పుకుంటూ ఉద్యోగాలు ఇచ్చే ప్రయత్నం చేశాం. 55 రోజుల్లో ఉపాధ్యాయ పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చాం. రాష్ట్రంలో అన్ని కలిపి 29,500 స్కూళ్లు ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుంది. ప్రమాణాలు పడిపోతున్నాయి. రెసిడెన్షియల్ స్కూల్స్‌లో విద్యార్థులకు రూ.40 వేలు ఖర్చు చేస్తున్నాం. విద్యార్థులు ఎందుకు చేరడం లేదు. అంతా దీనిపై ఆలోచించాలి. ప్రపంచంతో పోటీ పడాలంటే చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యం కూడా ఉండాలి' అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## ఇంకెన్నాళ్ళూ.. కూటమి నాటకాలు

వై సిపి ఇంచార్జి నిస్సార్ అహమ్మద్ తదితర నేతలు పాల్గొన్నారు. పోలీసువారి నిబంధనల ప్రకారం, శాంతియుతంగా కొనసాగిన నిరసన అన్నమయ్య జిల్లా యువత పోరు కార్యక్రమం విజయవంతమైంది. కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడు తోంది. ఫీజు రీయింబ నిధుల చెల్లింపులపై మీనమేషాలు లెక్కిస్తూ వారి భవిష్యత్తును అంధకారంలోకి నెడుతోంది. కొన్ని త్రైమాసికాలుగా ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించక పోవడంతో యాజమాన్యాలు కళాశాలల నుంచి విద్యార్థులను వెల్లగొట్టడం. పరీక్షల సమయాల్లో హాల్టే కెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేయడం చేస్తున్నాయి. దీంతో పేదింటి తల్లి దండ్రులు ఇళ్లు, పొలాలు, పుస్తెలు తాకట్టు పెట్టి మరీ అప్పులు తెచ్చి ఫీజులు చెల్లిస్తున్న పరిస్థితి ఏర్పడింది. అదే విధంగా యువత కూడా కూటమి ప్రభుత్వం చేతిలో మరోసారి మోసపోయింది. ఏటా జాబ్ క్యాలెండర్ ఇచ్చి మొత్తం 20 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి ఇప్పుడు ఆ ఊసే ఎత్తడంలేదు. మెగా డీఎస్సీ దగా అయిపోయింది. ప్రభుత్వ మెడికల్ కాలేజీల సహా ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుబాట పట్టిస్తోంది. సచివాలయ ఉద్యోగులను అనిశ్చితి పరిస్థితుల్లోకి నెట్టేసింది. రూ.5వేలు కాదు రూ.10 వేలు ఇస్తామని వలంటీర్లలో ఆశలు కల్పించి తీరా అధికారంలోకి వచ్చాక వారిని రోడ్డున పడేసింది. ఇక నిరుద్యోగ భృతి హామీ కూడా టీడీపీ 201419 పాలనలో మాదిరి గానే ఎగనామం పెట్టేసింది. యువత, విద్యార్థులకు బాధితులకు అండగా నిలిచేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందుకొచ్చింది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాలతో బుధవారం యువత పోరుకు శ్రీకారం చుట్టింది. ఈ హామీలను అమలు చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన యువత పోరులో విద్యార్థులు, యువత, ప్రజలు మూకుమ్మడిగా కలసి ప్రజల స్వరమై.. ఉద్యమ గళమై.. సమర నినాదమై కూటమి ప్రభుత్వంపై కదం తొక్కారు. ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా నలుమూలల నుంచి విద్యార్థులు, నిరుద్యోగులు యువత ,వైఎస్ఆర్ సిపి శ్రేణులు వేలాదిగా తరలి వచ్చారు. వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ ఆకేపాటి అమరనాధ రెడ్డి, తంబల్లపల్లె ఎంఎల్ఏ పెద్దిరెడ్డి ద్వారక నాధ రెడ్డి, కోడూరు మాజీ ఎంఎల్ఏ కొరముట్ల శ్రీనివాసులు, పీలేరు ఎంఎల్ఏ చింతల రామచంద్రా రెడ్డి, మదనపల్లె నియోజక వర్గ వై సిపి ఇంచార్జి నిస్సార్ అహమ్మద్, రాయచోటి మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జంగంరెడ్డి కిషోర్ దాస్ జిల్లా వ్యాప్తంగా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. దేశ ప్రగతికి అత్యంత కీలకమైన యువశక్తిని రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసే దిశగా అడుగులు వేస్తోందంటూ యువత నిప్పులు చెరిగారు. యువత ఉన్నత చదువులకు ప్రోత్సాహాన్నిచ్చి, ఉజ్వల భవితకు బాటలు వేయాల్సిన సర్కారు పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తోందంటూ గర్జించారు. డిగ్రీలు పూర్తి చేసిన వారికి ఉద్యోగావకాశాలు కల్పించడంలోనూ పూర్తిగా విఫలమవుతోందంటూ యువత, విద్యార్థులు దుయ్యబట్టారు. ఎన్నికలప్పుడు తాము అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తాం.. 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం అంటూ ఊదరగొట్టిన 'కూటమి'.. ఇప్పుడు రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడంతో ఉద్యోగావకాశాలు లేకుండా చేసి యువతరానికి తీరని అన్యాయం చేస్తోందని, కూటమి చేతిలో మోస పోయామని నిరుద్యోగ యువత ఆవేదన, ఆందోళనను వెలిబుచ్చింది.

## జగన్ పై బాబు సెటైర్లు

అలాంటి వ్యక్తులు మహిళల గురించి మాట్లాడే హక్కు ఉంటుందా అని ప్రశ్నించారు. బుధవారం సభలో మహిళా సాధికారితపై సీఎం చంద్రబాబు సుదీర్ఘంగా మాట్లాడారు. రాజకీయాల్లో ఉండే మనం ప్రజలకు ఆదర్శంగా ఉండాలన్నారు సీఎం. తల్లికి వాటాలు ఇవ్వలేను, ఇది తన వాటా అని చెప్పే పరిస్థితికి రావడం చాలా బాధగా ఉందన్నారు. మహిళలకు సమాన హక్కులను కల్పించడం ద్వారా ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా పైకి తీసుకురావాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. 1986లో మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఎన్టీఆర్ ఇచ్చారని వివరించారు సీఎం చంద్రబాబు. అప్పటి వరకు ఆస్తిలో సమాన హక్కు లేదన్నారు. ఆడ పిల్లలుంటే పెళ్లి చేసి అత్తింటికి పంపిస్తున్నామని అన్నారు. ఆ చట్టం తీసుకొచ్చిన తర్వాత.. మహిళలు ఇప్పుడు ఆస్తిలో వాటా ఇవ్వాలని డిమాండ్ చేసే పరిస్థితి వచ్చిందన్నారు. చాలా గర్వంగా చెబుతున్నామన్నారు. 2005లో దేశంలో దీన్ని చట్టంగా తీసుకొచ్చారని వివరించారు. 1983లో దేశంలో తొలిసారి మహిళా యూనివర్సిటీ ద్వారా ఆడపిల్లలు చదువుకోవాలని స్ఫూర్తి తెచ్చింది తెలుగుదేశం పార్టీ అని చెప్పారు. ప్రతీ కిలోమీటరుకు ప్రాథమిక పాఠశాల పెట్టామన్నారు. మూడు కిలోమీటర్లకు అప్పర్ ప్రైమరీ స్కూల్ పెట్టామన్నారు. ప్రతీ ఐదు కిలోమీటర్లకు హైస్కూల్, మండలానికి జూనియర్ కాలేజీ ఏర్పాటు చేశారు. డివిజన్‌కు ఇంజనీరింగ్ కాలేజీ, జిల్లాకు మెడికల్ కాలేజీ ప్రవేశ పెట్టామన్నారు. విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు పెట్టాలని నిర్ణయించామని, ఆ రోజు చాలా మంది వ్యతిరేకించిన విషయాన్ని గుర్తు చేశారు సీఎం చంద్రబాబు. ప్రస్తుతం భార్యభర్తలు ఉద్యోగాలు చేస్తున్నారని అన్నారు. వరకట్న సమస్య ఇప్పుడు లేదన్నారు. తిరిగి కట్నం ఇచ్చే పరిస్థితి వచ్చిందన్నారు. ఎదురుగా ఉన్న మహిళా ఉద్యోగి గురించి వివరించారు. ప్రపంచంలో మహిళలు అగ్రస్థానంలో ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం డ్వాక్రా మహిళలు లేని ఇల్లు ఏపీలో లేదన్నారు. అధికారులు వారి సహకారం తీసుకునే పరిస్థితి వచ్చారన్నారు. దూరదృష్టితో చేపట్టిన కార్యక్రమమని తెలిపారు. అమరావతి మహిళలు గత ప్రభుత్వంతో వీరోచితంగా పోరాటం చేశారని వివరించారు. ప్రతీ నియోజకవర్గంలో వెయ్యిమంది మహిళలను తయారు చేసే బాధ్యత ఎమ్మెల్యేలపై ఉందన్నారు.

# వచ్చేరండోయ్ మాజీ సీఎం కేసీఆర్..

**శాసనసభ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న తరుణంలో కేసీఆర్ శాసనసభలో అడుగు పెడితే సభ్యులందరూ వంగి సలం కొట్టాల్సిందే అన్నట్టుగా సాగింది. ఇక కెసిఆర్ తన మార్కు రాజకీయాన్ని మరచిపోకుండా తనదైన శైలిలో మంత్రులపై ఎమ్మెల్యే అభ్యర్థులపై విరుచుకుపడ్డారు... ఇదే విషయంపై "జయభేరి" సీనియర్ జర్నలిస్టు కడారి శ్రీనివాస్ సమగ్ర రాజకీయ విశ్లేషణ...**



✍ జయభేరి, హైదరాబాద్ :

10 సంవత్సరాల తెలంగాణ రాజకీయ చరిత్రలో కేసీఆర్ ఇక నీ పాలన వద్దు అని ప్రజలందరూ తీర్పు ఇచ్చిన తర్వాత సరేలే చేసేదేముంది అంటూ ఫామ్ హౌస్కే పరిమితం అయ్యాడు మాజీ సీఎం కేసీఆర్. ఆరు నెలల తర్వాత మొట్టమొదటిసారిగా కెసిఆర్ బడ్జెట్ సమావేశాలకు శాసనసభలో అడుగుపెట్టాడు. వచ్చాడండోయ్ మహారాజు అన్నట్టుగానే ఆయా మీడియా ఛానళ్లు సోషల్ మీడియా యూట్యూబర్లు మొత్తం అదేదో భగవంతుడే ఊడిపడ్డాడు అన్నట్టుగా తెగ పోస్టులు పెట్టేశారు. ఇక అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఉత్సవ విగ్రహం లాగా మంత్రులు మిగిలిపోయారనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక ఎమ్మెల్యేగా గెలుపొందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమ గొంతును వినిపించే ప్రయత్నం చేయగా మంత్రి సీతక్క మాత్రం ఆడ సింహాల గర్జించింది.. ఆర్టీసీ ఆస్తులన్నీ అమ్ముకొని ఆర్టీసీని సర్వనాశనం చేశారంటూ దుమ్మెత్తి పోసింది. ఇక అంతటితో ఆగారా కాంగ్రెస్ మంత్రులు శ్రీధర్ బాబు కూడా బాగానే హరీష్ రావు పై కామెంట్లను చేశారు.

**ఇక్కడ మనం ఆలోచించాల్సింది కేసీఆర్ మాట్లాడిన తీరునే మనం ఇక్కడ చర్చించుకోవాలి... కెసిఆర్ తన ప్రసంగం మొదలుపెట్టినప్పుడు అసలు తెలంగాణ రాష్ట్రం దేని గురించి మాట్లాడుకోవాలి అని తన స్పీచ్ మొదలుపెట్టి ప్రధాని మోడీ జాతీయ పార్టీ కాంగ్రెస్ రెండు తెలంగాణకు అన్యాయం చేస్తున్నాయంటూ పాత చింతకాయ పచ్చడినే మళ్లీ పోపు వేసే విధంగా తన ప్రసంగాన్ని మొదలుపెట్టాడు.. కెసిఆర్ వస్తే శాసనసభ ఊగిపోతుంది కెసిఆర్ వస్తే అధికార పార్టీకి ముత్యమటలు అన్న ఆయన పెంపుడు సోషల్ మీడియా వాదనలు పూర్తిగా మరుగున పడిపోయాయి..**

ఇక కెసిఆర్ ప్రసంగంలో ముఖ్యంగా నాటి తెలంగాణ చివరి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ఏమన్నాడో మళ్లీ అవే పదాలు అవే ముచ్చట్లు విని విని తెలంగాణ ఎమ్మెల్యేలకు మంత్రులకు క్యాబినెట్ కి విసుగు వచ్చిందనుకోండి. అంతటితో ఆగకుండా నేనేదో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాను మొత్తం దోచుకున్నాను అని నాకు ఏం తెలియదు అనే విధంగా కేసీఆర్ ప్రసంగంలో ఆయన మాట్లాడిన విధానం చూస్తే చూసిన ప్రతి ఒక్కరు అయ్యో పాపం కేసిఆర్ అని అనాల్సిందే....

**ఇక మరొక ఎమ్మెల్యేలు లేసి ప్రగతిభవాన్ని ముట్టడి చేయాలంటే రైతులని నేను తిరుపతి వెళుతున్నాను అని తీసుకొచ్చి హైదరాబాదులో హోటల్లో పెట్టి ప్రగతి భవన్ ముట్టడి చేస్తే నాపై కేసులు పెట్టారు ఆరోజు అంత కఠినంగా ఎందుకు ఉంది అంటే కేసీఆర్ పాలనలో రైతులకు పూర్తిగా నష్టమే వాటిల్లింది అని చెబుతూ ఆవేదనను వెలగక్కాడు. ఇక మంత్రి సీతక్క రైతుబంధు పేరుతో అధికం భూస్వాములకు అధిక ధనాన్ని కూడబెట్టిన ఘనత కేసీఆర్కే దక్కుతుంది అని ఎద్దేవా చేస్తూ, ఇంకోవైపు మహిళలకు ఫ్రీ బస్సును ఇవ్వకూడదా అంటూ పదేపదే కేసీఆర్ను ప్రశ్నించింది. ఏదేమైనా మహిళలకు ఫ్రీ బస్సు అందించి కాంగ్రెస్ పార్టీ మంచి చేసింది అని అనుకుంటే పొరపాటే... ఎందుకంటే ఫ్రీ బస్సుల్లో మహిళలందరూ సెల్ఫోన్ పట్టుకొని మాట్లాడుతూ ఆధార కార్డు సెల్ఫోన్ వెనకాల పెట్టుకొని కండక్టర్ తో మాట్లాడే విధివిధానాలు చూస్తే కళ్ళు దిమ్మ తిరిగి పోవాల్సిందే... ఏమైనా అంటే రేవంత్ రెడ్డి పని లేక పెట్టాడా అంటూ ప్రభుత్వాన్ని అడుక్కో పోండి అంటూ ఆడవాళ్లు మగవారి సీట్లను పూర్తిగా ఆక్రమించేస్తున్న వైనం... ఇక కెసిఆర్ తనదైన రాజకీయ అనుభవాన్ని రంగరించి పాత చరిత్రనే మళ్లీ ముందర వేసుకొని అయ్యో పాపం అనిపించేలా కేసీఆర్ ప్రసంగం పూర్తిగా నడిచింది..**



✍ కడారి శ్రీనివాస్
కాలమిస్ట్, సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత
గాయకులు, సామాజిక ఉద్యమకారులు

తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ లాంటోళ్లు అలా వచ్చి ఇలా వెళ్లిన రేవంత్ రెడ్డి లాంటోళ్లు పరిపాలించిన ఇంకెవరూ పరిపాలించిన ప్రేమను అందిస్తూ తెలంగాణ సమాజం అక్కున చేర్చుకుంటుంది. కానీ దొరపెత్తనాల్ని చూపిస్తే తీసి పాత్ర వేసే తెలంగాణ సమాజం కేసీఆర్ మాట్లాడిందో రేవంత్ రెడ్డి పరిపాలన చేసిందో దాని గురించి కాదు శాసనసభలో మాట్లాడాల్సింది.. నడుస్తున్న సంక్షేమ పథకాలు సరిగ్గా ప్రజలకు అందుతున్నాయా.. అవి అందట్లేదా ప్రజలకు ఇంకెలాంటి మౌలిక అంశాల మీద చట్టాలు చేయాలి అనే విషయాల మీద మాట్లాడలే కానీ కేవలం కేసీఆర్ వస్తున్నాడు సార్ వస్తున్నాడు అని మీడియా ఉపోద్ఘాతాలను పూర్తిగా ఈ సమాజం పక్కన పెట్టాలి... కెసిఆర్ వస్తే వస్తాడు లేకపోతే లేదు అది ఆయన ఇష్టం... కెసిఆర్ మాట్లాడిన ప్రతి మాట వజ్రం మిగతా వాళ్ళు మాట్లాడిన ప్రతి మాట మట్టి అంటే అంతకంటే వెర్రితనం ఇంకొకటి లేదు.... ప్రజలు ఆదరిస్తే లీడర్ అవుతారు ప్రజలు తిరస్కరిస్తే జీరో అవుతారు అనడానికి శాసనసభలో జరిగిన వాదనలు ప్రతి వాదనలు ప్రత్యక్ష సాక్షంగా మారాయి...

## ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రింకోర్టు నోటీసులు



✍ జయభేరి, హైదరాబాద్ :

పదిమంది ఫిరాయింపు ఎంఎల్ఏల అనర్హతవేటు విషయంలో కీలకపరిణామం చోటుచేసుకున్నది. అదేమిటంటే తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాదరావు కు సుప్రింకోర్టు నోటీసులు జారీచేసింది. ఎన్నిరోజుల్లో ఫిరాయింపు ఎమ్మెల్యే ల, అనర్హత పై విచారణ జరిపి చర్యలు తీసుకుంటారో చెప్పాలని సుప్రింకోర్టు నోటీసుల్లో స్పష్టంగా కోరింది. నోటీసులకు ఈనెల 25వ తేదీలోగా సమాధానం చెప్పాలని కూడా సుప్రింకోర్టు ఆదేశించింది. తాజాగా సుప్రింకోర్టు జారీచేసిన నోటీసులకు స్పీకర్ గడ్డం ఏమని సమాధానం చెబుతారనే విషయం ఇపుడు ఆసక్తిగా మారింది. 2023లో రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ తరపున గెలిచిన పదిమంది ఎమ్మెల్యేలు అధికారపార్టీలోకి ఫిరాయించిన విషయం తెలిసిందే.

నిజానికి ఫిరాయింపుల రాజకీయానికి తెరలేపిందే కేసీఆర్ 2014లో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ పదేళ్ళల్లో టీడీపీ, కాంగ్రెస్ కు చెందిన 23 మంది ఎంఎల్ఏలు, 18 మంది ఎంఎల్సీలు, నలుగురు ఎంపీలను బీఆర్ఎస్ లోకి లాగేసుకున్న విషయం అందరికీ తెలిసిందే. తాను అధికారంలో ఉన్నపుడు యధేచ్చగా ఫిరాయింపులకు పాల్పడిన కేసీఆర్ ప్రతిపక్షంలోకి రాగానే అవే ఫిరాయింపులకు రేవంత్ పాల్పడటాన్ని మాత్రం తట్టుకోలేకపోతున్నారు. అందుకనే బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి ఫిరాయించిన పదిమంది ఎంఎల్ఏలపై వెంటనే అనర్హత వేటువేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోర్టుల్లో కేసులు వేశారు. మొదట బీఆర్ఎస్ వేసిన కేసును హైకోర్టు కొట్టేసింది. అసెంబ్లీ స్పీకర్ వ్యవస్థ అధికారాల్లో జోక్యం చేసుకునేదిలేదని హైకోర్టు స్పష్టంగా తేల్చేసింది. కాకపోతే అనర్హత వేటు విషయంలో ఏదో ఒక నిర్ణయం తొందరగా తీసుకోమని మాత్రం స్పీకర్ కార్యాలయానికి సూచించింది. హైకోర్టులో తాము ఆశించినట్లుగా తీర్పురాకపోవటంతో వెంటనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రింకోర్టులో పిటీషన్ దాఖలుచేశారు. స్పీకర్ అధికారాల్లో తాము జోక్యంచేసుకుని శాసనవ్యవస్థ అధికారాల్లోకి జొరబడేందుకు హైకోర్టు నిరాకరించింది. అందుకనే కేటీఆర్ తాను సుప్రింకోర్టులో కేసు వేయటమే కాకుండా పార్టీకి చెందిన మరో ఇద్దరు ఎంఎల్ఏలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానందగౌడ్ తో కూడా కేసులు దాఖలుచేయించారు. బీఆర్ఎస్ ఎంఎల్ఏలు దాఖలుచేసిన కేసులపైన సుప్రింకోర్టు విచారణ చేస్తోంది. విచారణలో భాగంగానే బుధవారం స్పీకర్ కు సుప్రింకోర్టు నోటీసులు జారీచేసింది. మరీ నోటీసులకు స్పీకర్ ఏమని సమాధానం ఇస్తారో చూడాలి.

### స్పీకర్ చర్యపై సర్వత్రా ఉత్కంఠ:

సుప్రింకోర్టు నోటీసుల జారీనేపధ్యంలో స్పీకర్ ఏమిచేస్తారనే విషయంపై సర్వత్రా ఉత్కంఠ పెరిగిపోతోంది. అసెంబ్లీ సెక్రటేరియట్ వర్గాల సమాచారం ప్రకారం స్పీకర్ అధికారాల్లో న్యాయవ్యవస్థ జోక్యం చేసుకునేందుకు లేదు. ఎంఎల్ఏల అనర్హతపై పలానా సమయంలోగా లేదా ఇంత గడువులోగా నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ రూల్ బుక్ లో ఎక్కడా లేదు. స్పీకర్ నిర్ణయాన్ని ప్రశ్నించే అధికారం పార్టీలకు, ఎమ్మెల్యేలకే కాదు చివరకు కోర్టులకు కూడా లేవు. అయితే ఏ విషయంలో అయినా స్పీకర్ నిర్ణయం తీసుకుంటే దాన్ని చాలెంజ్ చేస్తు ఎవరైనా కేసు వేస్తే దాన్ని సమీక్షించే అధికారాలు కోర్టులకు ఉన్నాయి. ఇదే విషయం లోక్ సభ స్పీకర్ గా పనిచేసిన సోమ్‌నాథ్ చటర్జీ హయంలో నిర్ణయం తీసుకున్నారు. అప్పట్లో ఫిరాయింపు ఎంపీల విషయంలో చటర్జీ తొందరగా నిర్ణయం తీసుకోవటంలేదని కొందరు ఎంపీలు సుప్రింకోర్టులో పిటీషన్ వేశారు. పిటీషన్ ఆదారంగా లోక్ సభ స్పీకర్ ఆధ్వర్యంలో రాష్ట్రాల అసెంబ్లీల స్పీకర్లతో సమావేశం నిర్వహించారు. పార్లమెంటు, అసెంబ్లీల స్పీకర్ల నిర్ణయాల్లో కోర్టులు జోక్యం చేసుకునేందుకు లేదని సమావేశంలో తీర్మానించారు. అదే తీర్మానాన్ని చటర్జీ రాష్ట్రపతి ద్వారా సుప్రింకోర్టు చీఫ్ జస్టిస్ కు పంపారు. ఆ తర్వాత ఏమైందో తెలీదు కాని ఫిరాయింపు ఎంపీల అనర్హత వేటువిషయంలో కోర్టులో విచారణ జరగలేదు. ఇక ఏపీ, తెలంగాణ విషయానికి వస్తే 201419 మధ్య చంద్రబాబునాయుడు 20142023 మధ్య కేసీఆర్ యధేచ్చగా ఫిరాయింపులకు పాల్పడ్డారు. ఫిరాయింపులకు వ్యతిరేకంగా ఏపీలో వైసీపీ, తెలంగాణలో టీడీపీ, కాంగ్రెస్ వేసిన కేసుల విషయంలో హైకోర్టు సీరియస్ గా స్పందించని విషయాన్ని సెక్రటేరియట్ వర్గాలు గుర్తుచేస్తున్నాయి.

గతంలో స్పందించని కోర్టులు ఇపుడు స్పందించకూడదని ఏమీలేదు. కాకపోతే స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నదే ఇప్పుడు ప్రశ్న. సుప్రింకోర్టు జారీచేసిన నోటీసులపై స్పీకర్ స్పందించకపోయినా, లేదా శాసనవ్యవస్థ అధికారాల్లోకి న్యాయవ్యవస్థ జొరబడకూడదనే విషయాన్ని గుర్తుచేస్తు నోటీసులకు సమాధానం ఇచ్చినా సుప్రింకోర్టు ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి. ఇటు సుప్రింకోర్టు అటు స్పీకర్ గనుక అధికారాల పరిధి విషయంలో గట్టిగా నిలబడితే రెండు వ్యవస్థల మధ్య ఘర్షణ తప్పదనే అనిపిస్తోంది. ఇదేవిషయాన్ని రేవంత్ రెడ్డి కూడా ప్రస్తావించారు. కేసీఆర్ హయాంలో జరిగిన ఫిరాయింపులపై తాము వేసిన పిటీషన్ల విషయంలో కోర్టులో ఎందుకు ఇంతసీరియస్ గా స్పందించలేదని రేవంత్ సూటిగా ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఫిరాయింపు ఎంఎల్ఏలపై ఎట్టి పరిస్థితుల్లోను అనర్హత వేటుపడదని రేవంత్ గట్టిగానే చెబుతున్నారు ఈ నేపధ్యంలో నోటీసులకు స్పీకర్ స్పందన ఏమిటో చూడాల్సిందే.

## సభలో చర్చకు రండి

బీఏసీలో లేవనెత్తాం. సంఖ్య బలాన్ని బట్టి బీఆర్ఎస్ సభ్యులకుకు సభలో సమయం ఇవ్వాలని కోరగా.. మా విజ్ఞప్తికి ఓకే అన్నారని తెలిపారు. రాష్ట్రంలోని ముఖ్యమైన సమస్యలపై సభలో చర్చ జరగాలని కోరాం. రైతాంగ సమస్యలు, తాగు నీటి, సాగు నీటి సమస్యలపై చర్చించాలని కోరాం. మంత్రులు సభకు ప్రిపేర్ అయ్యి రావాలని కోరాం. సుంకిశాల, పెద్దవాగు కొట్టుకుపోవడం, వట్టెం పంప్ హౌస్ మునిగిపోవడం, ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టులు కూలిపోవటంపై అసెంబ్లీలో చర్చ జరపాలని డిమాండ్ చేశాం. అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధికి స్పీకర్ ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు ఇప్పించాలని కోరాం. కృష్ణా నదీ జలాల వినియోగంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని సభలో చర్చించాలని బీఏసీలో స్పష్టం చేశాం. ఏపీ వాళ్లు కృష్ణా జలాలు తరలించుకుపోతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూసింది. బిల్లులు చెల్లింపుకు 20శాతం కమిషన్ విషయంపై చర్చ జరగాలి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు కీలకమైన ఆరు గ్యారంటీలు అమలు చేయకపోవటంపై చర్చించాలి. ఎల్ఆర్ఎస్ ఉచిత హామీపై, బార్స్, వైన్స్, బెల్ట్ షాపులు పెంచటంపై చర్చించాలని కోరాం. నిరుద్యోగులకు సంబంధించి నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ పై సభలో చర్చ జరగాలి. చిన్న కాంట్రాక్టర్లకు, మాజీ సర్పంచ్‌లకు పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా వేధింపులకు గురిచేయడంపై చర్చ జరగాలి. కాళేశ్వరం ప్రాజెక్టులో కూలిన పిల్లర్ ను రాష్ట్ర ప్రభుత్వం కావాలనే నిర్లక్ష్యం చేస్తోందని, వెంటనే కాళేశ్వరం పునరుద్ధరణ పనులు చేయాలని బీఏసీలో సూచించామని' హరీష్ రావు వెల్లడించారు. మార్చి 12న తెలంగాణలో బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు బుధవారం నాడు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన ప్రసంగం అనంతరం రేపటికి వాయిదా పడింది. ఆ తర్వాత స్పీకర్ చాంబర్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన బీఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం తరఫున డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, శాసన సభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, బీఆర్ఎస్ నుంచి మాజీ మంత్రులు హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, బీజేపీ నుంచి మహేశ్వర్ రెడ్డి, సీపీఐ నుంచి కూనమనేని సాంబశివరావు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యలు పాల్గొన్నారు. మార్చి 27 వరకు సభ జరపాలని బీఆర్ఎస్ పట్టుబట్టింది.

# వెట్టి చాకిరీ చేస్తున్నాం.. ఐదు నెలల జీతాలు ఇవ్వండి

- బకాయి పడిన గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు వెంటనే ఇవ్వాలి
- ఆర్డీవో కార్యాలయం ఎదుట బైఠాయింపు
- ఆర్డీవో, ఈవో, డిఎల్పిఓకి వినతి పత్రం అందజేత
- సిఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య

**జయభేరి, గజ్వేల్, మర్చి 12 :**

గజ్వేల్ డివిజన్ పరిధిలోని గ్రామపంచాయతీ కార్మికులందరికీ బకాయి పడిన వేతనాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో బకాయి పడిన జీతాలు ఇవ్వాలని అంబేద్కర్ చౌరస్తా నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి గేటు ముందు బైటాయింపు చేయడం జరిగింది అనంతరం ఆర్డీఓ ఏవోకి, డివిజనల్ పంచాయతీ అధికారికి వినతి పత్రాలు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా సందబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ.. గజ్వేల్ డివిజన్ పరిధిలోని గజ్వేల్ ములుగు వర్గల్ మర్కుక్ జగదేవ్ పూర్ కుకునూరుపల్లి కొండపాక రాయపోల్ మండలాల పరిధిలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు





సుమారు మూడు నుండి ఐదు నెలల వేతనాలు రాకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు మానసిక వేదనకు గురవుతున్నారని అన్నారు నేటి సమాజంలో రోజువారి ఖర్చులతో పాటు నెలసరి అవసరాలు కార్మికుల కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ప్రస్తుతం వస్తున్న 9500తో నెల గడవడం లేదని జీతాలు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు ప్రతినెల గ్రామపంచాయతీలో ఇవ్వవలసిన సబ్బులు నూనెలు డ్రెస్సులు ఇవ్వడంలేదని అన్నారు ప్రభుత్వ యంత్రాంగం జీతాలు వస్తాయని చెబుతూ కాలయాపన చేస్తున్నారని అన్నారు వెంటనే జీతాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేనిచో విధులు బహిష్కరించి ఆందోళన చేపడుతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఆర్డీవో ఏవో మాట్లాడుతూ రెండు మూడు రోజులలో వేతనాల సమస్య పరిష్కారం జరుగుతుందని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు సందిటి రంగారెడ్డి మరియు గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు దశరథ్ బెజగామ స్వామి మహాలక్ష్మి నగేష్ బాలమణి నరసింహులు బాబురావు కనకయ్య బాబు ఎల్లయ్య లక్ష్మి సిఐటియు నాయకులు మల్లేష్ గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



## అంతరాష్ట్ర దొంగలు ముఠా అరెస్ట్

- 20 తులాల బంగారం రికవరీ.. ASP మౌనిక
- దొంగతనం కేసులో ముగ్గురు రిమాండ్.. మరొకరు పరారీ

**జయభేరి, దేవరకొండ :**

ఇంట్లో ఎవరు లేని సమయంలో చొరబడి 20 తులాల బంగారం చోరీ చేసిన ఘటనలో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి వారి నుండి 20 తులాల బంగారం రికవరీ చేసి రిమాండ్ కు పంపినట్లు దేవరకొండ ASP మౌనిక తెలిపారు. బుధవారం దేవరకొండ డిఎస్పి కార్యాలయం ఆవరణలో ప్రెస్ మీట్ నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఫిబ్రవరి 20వ తేదీన దేవరకొండ పట్టణం కు చెందిన శీలా వాసు ఇంట్లో 20 తులాల బంగారం చోరీ కేసులో రెండు పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి కేసును ఛేదించారు. హైదరాబాద్ పాతబస్తీకి చెందిన అబ్దుల్ జాఫర్ అలియాస్ అహ్మద్, ఫసి, మోసీమ్ లను అరెస్టు చేసి వారి నుంచి 20 తులాల బంగారం రికవరీ చేయగా నైజల్ పరారీలో ఉన్నాడని త్వరలో నైజాల్ ను కూడా పట్టుకుని అతని నుండి ఇంకా 6 తులాల బంగారం రికవరీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

## రంజాన్ మాసమును పురస్కరించుకొని శాంతియుత సమావేశము



**జయభేరి, దేవరకొండ :**

రాజస్వ మండలాధి కార్యాలయము దేవరకొండ నందు రంజాన్ మాసమును పురస్కరించుకొని శాంతియుత సమావేశము నిర్వహించడం జరింగింది, ఇట్టి సమావేశములో రాజస్వ మండలాధి దేవరకొండ, అసిస్టెంట్ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ దేవరకొండ, తహసీల్దార్ దేవరకొండ, మున్సిపల్ కమిషనర్ దేవరకొండ, దేవరకొండ గ్రామ ప్రజలు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ భద్రంగా బాధితునికి అప్పగించారు




**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ ఆర్టీసీ డిపోకు చెందిన కండక్టర్, డ్రైవర్ బస్సులో దొరికిన విలువైన మొబైల్ ఫోన్ ను బాధితునికి అప్పగించి నిజాయితీ చాటుకున్నారు. నల్గొండ దేవరకొండ రూట్ లో నడుస్తున్న బస్సులో నాగర్ కర్నూలు జిల్లా చారకొండకు చెందిన ఎస్కే రఫీ తన మొబైల్ ని పోగొట్టుకున్నాడు. కండక్టర్ విరుగదిండ్ల శ్రీనివాసులు, డ్రైవర్ కే ఎస్ రెడ్డి, గమనించి భద్రంగా డిపోలో బాధితునికి అప్పగించారు. ఈ సందర్భంగా బాధితుడు ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. నిజాయితీగా విధులు నిర్వహించిన సిబ్బందికి డిపో అధికారులు అభినందనలు తెలియజేసినారు.

## బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్న మద్యం దుకాణాలపై చర్యలను తీసుకోండి

- జిల్లా ఎక్సైంజ్ సూపరింటెండెంట్ కు వినతిపత్రం అందజేసిన మాసవరపు అప్పారావు



**జయభేరి, పరవాడ:**

పరవాడ మండలంలో గ్రామాలలో ఉన్న మద్యం దుకాణాలు అన్ని రాష్ట్ర ప్రభుత్వ అబ్కారిశాఖ సూచనలు పక్కన పెట్టి ఎటువంటి పని వేళలాలు లేకుండా గ్రామాలలో బెల్ట్ షాప్లను తయారుచేసి వాటికి ప్రోత్సాహం అందిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతూ డబ్బే ధ్యేయంగా దుకాణదారులు నిర్ణయాలు ఉంటున్నాయని అటువంటి వారిపై రాష్ట్ర అబ్కారిశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని బుధవారం వాడచీపురుపల్లి గ్రామ వై కా పా నాయుకుడు మాసవరపు అప్పారావు అనకాపల్లి జిల్లా ఎక్సైంజి సూపరింటెండెంట్ సుదీర్కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జయభేరి ప్రతినిధితో అప్పారావు మాట్లాడుతూ మద్యం వలన ప్రజల ఆరోగ్యం దెబ్బ తింటుంది అని అలాంటి దుకాణాలుపై పోలీస్ శాఖ కానీ అబ్కారిశాఖ నియంత్రణ లేకపోవడం వలన వాటి మద్యం అమ్మకం పని వేళలో,మద్యం ధర అమ్మకాలలో ఎంతో బేధాలు వస్తున్నాయని అలాగే మద్యం యజమానులే స్వయంగా బెల్ట్ షాప్స్ను ప్రోత్సాహం అందిస్తూ డబ్బు చేసుకొంటూ ఉండడంతో నేటి యువత పెడదారి పడుతుందని వీటి అన్నిటింటిని దుష్టిలో పెట్టుకొని అలాంటి మద్యం దుకాణాలు పై ఎక్సైంజి అధికారులు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేసినట్టి తెలియజేసారు.



## జేఎన్ పీసి సెక్షన్ కార్యాలయంలో ప్రత్యేక విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

**జయభేరి, పరవాడ:**

సిజిఆర్ ఎఫ్ వారి ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక విద్యుత్ సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేస్తున్నామని ఏపిఈపిడీసిఎల్ కశింకోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పరవాడ ఫైర్ స్టేషన్ పక్కన గల 33/11 కెవి జేఎన్ పీసి 1 సబ్ స్టేషన్ పరవాడ జేఎన్ పీసి ఆఫీస్ నందు ఉదయం 10.30 నుండి మధ్యహ్నం 1.30 వరకు ఈ వేదిక నిర్వహించబడుతుందన్నారు. రిటైర్డు జడ్జి డా.బి సత్యనారాయణ, సాంకేతిక సభ్యులు ఎస్ మసిల మణి,ఆర్థిక సభ్యులు షేక్ బాబర్ తదితర అధికారులు విద్యుత్ సమస్యల పరిష్కార వేదికలో పాల్గొంటారని తెలిపారు. అలాగే ఈ వేదికలో కశింకోట డివిజన్,సబ్ డివిజన్,సెక్షన్ అధికారులు కూడా పాల్గొంటారని,వినియోగదారులు పరిష్కారం కాని తమ విద్యుత్ సమస్యలను లిఖితపూర్వక పిర్యాదు ద్వారా అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా ఈఈ రామకృష్ణ తెలిపారు.



## ప్రభుత్వం ఉద్యోగం కోసం భర్తను చంపిన భార్య

**జయభేరి, నల్లగొండ, మార్చి 12:**

ప్రభుత్వం ఉద్యోగం కోసం భర్తను భార్య చంపి అనంతరం అనారోగ్యంతో చనిపోయాడని నమ్మించిన సంఘటన నల్లగొండ జిల్లాలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నల్లగొండ జిల్లా కేంద్రంలోని పాతబస్తీలో మహ్మద్ ఖలీల్ (44), తన భార్య అక్సర్ జహ, తల్లి మహ్మద్ బేగం, కుమారుడితో కలిసి ఉంటున్నాడు. ఖలీల్ కనగల్ మండల పరిధిలోని చర్లగౌరారంలో పాఠశాలలో అటెండర్గా విధులు నిర్వహిస్తున్నాడు. జనవరి 25న అతడికి మూర్ఛ రావడంతో స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అతడు చనిపోయాడు.

అక్సర్ జహ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు. తల్లి మహ్మద్ బేగం తన కుమారుడి మరణంపై అనుమానాలు ఉన్నాయని పోలీసులకు తెలిపింది. పోస్టుమార్టమ్లో బలమైన గాయంతో చనిపోయినట్ట తేలడంతో మహ్మద్ బేగంను అదుపులోకి తీసుకొని తనదైన శైలిలో ప్రశ్నించారు.

వివాహం జరిగి 18సంవత్సరాలు అవుతుందని, ఖలీల్ మద్యానికి బానిసగా ప్రతీరోజు వేధిస్తున్నాడుని, వేధింపులు శృతిమించడంతో అడ్డు తొలిగించుకోవాలని నిర్ణయం తీసుకన్నాడు. అతడు చనిపోతే ప్రభుత్వం ఉద్యోగం తన కుమారుడికి వస్తుందని నమ్మకంతో అతడి తలపై సుత్తెతో బాదడంతో మృతి చెందాడని పోలీసులకు వివరించింది. పోలీసులు భార్యను అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు.


## అసెంబ్లీ కి గులాబీ దళపతి

- కుట్రలు ఆయన చానా చూసిండు. ఆయన ఓర్పు, నేర్పుకు సలాం కొట్టాల్సిందే..
- అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనేందుకు కేసీఆర్ గారు అసెంబ్లీ కి వస్తుంటే కాంగ్రెస్ నాయకుల గుండెల్లో గుబులు పుడుతుంది.
- కాంగ్రెస్ పాలనలో మళ్ళీ పాత గతే వచ్చింది. తెలంగాణ,రైతులకు, నీళ్లు లేవు, కరెంటు లేదు, పెట్టుబడి సాయం లేదు..
- వాళ్ళు ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదు.

**జయభేరి, హైదరాబాద్ :**



నిండుగా నీళ్లతో ఉన్న ప్రాజెక్టులు అలుగుల వారిన ప్రాజెక్ట్ లు, నేడు అడుగంటుకపోయి ఎండుకపోయినయి. నేతలు భయపడే రోజుల్లో తెలంగాణ కు జరుగుతున్న అన్యాయం పట్ల భూటకపు ఎన్కౌంటర్ ల పట్ల నాడు రవాణా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు గొంతెత్తాడు కేసీఆర్. ఇది నాటి ముఖ్యమంత్రి చంద్రబాబుకు రుచించలేదు. నాడు కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాణ్ణి ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసినప్పటికీ చంద్రబాబు అడ్డుపడటం కేసీఆర్ లో మరింత కసిని పెంచింది మెల్లగా తెలంగాణ నేతలతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని బలంగా తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. దీంతో చంద్రబాబు నాయుడు కేసీఆర్ గారిని మంత్రి వర్గం నుండి తప్పించి డిప్యూటీ స్పీకర్ ని చేశాడు. అయినప్పటికీ తెలంగాణ అంశంలో కేసీఆర్ గారు వెనక్కి తగ్గలేదు ఎంతో మంది మేధావులను కలిశారు ఆ సమయంలోనే ప్రో జయశంకర్ సార్ కు దగ్గరయ్యారు.రోజులు నెలలు తరబడి చర్చలు జరిపారు మామూలుగా రాజకీయ నాయకులకు దూరంగా ఉండే ప్రో. జయశంకర్ సార్ కేసీఆర్ పట్టుదలను చూసి ఆయనతో కలిసి ప్రయాణించడానికి సిద్ధపడ్డారు..ఇక కేసీఆర్ గారు చంద్రబాబు నాయుడు మీద నేరుగా అసెంబ్లీ లోనే తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాల పైన గళం ఎత్తాడు ఆనాడే చంద్రబాబు నాయుడికి చుక్కలు చూపించాడు. ఆత్మగౌరవంతో తెలంగాణ రాష్ట్ర సమితిని స్థాపించి అనతి కాలంలోనే తెలంగాణ వాదాన్ని గ్రామస్థాయికి తీసుకెళ్లడంలో సఫలం అయ్యారు. ఇది నాడు జరిగిన సంగతి..మీరన్నట్లు మంత్రి పదవి మీద కేసీఆర్కి వ్యామోహమే ఉంటే యుపిఏ హయాంలో క్యాబినేట్ మినిస్టర్



ఆలేటి రమేష్, పీఏ టూ ఉప్పల్ ఎమ్మెల్యే
99487 98982

గా ఉన్న కేసీఆర్ తెలంగాణ కోసం రాజీనామా చేసి మళ్ళీ ఉప ఎన్నికలకు పోయేవారే కాదు... ముఖ్యమంత్రి కేసీఆర్ ఆషామాషీ నాయకుడు కాదు.. దశాబ్దాలుగా ఎవరికి సాధ్యం కాని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాడు...తెలంగాణ పట్ల పూర్తి నిబద్దత కలిగిన నాయకుడు కాబట్టే కనీసం మూడు దశాబ్దాల సమయం తీసుకునే కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టు మూడేళ్ళ కాలంలోనే పూర్తి చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సస్య శ్యామలం చేశారు... రైతులకు కష్టాలను దూరం చేసి వ్యవసాయాన్ని పండుగ చేశారు.

ఒక ఉద్యమం విజయం సాదించాలంటే ఓపిక కావాలి,వ్యూహం కావాలి,నేర్పు కావాలి,సమస్య తీవ్రతను ప్రజలకు అర్ధమయ్యేలా వివరించే చతురత కావాలి,ఎత్తుపల్లాలను అదిరోహించే శక్తి కావాలి ఇవన్నీ ఉన్నప్పుడే లక్ష్యాన్ని చేరగలుగుతారు.. ఇవన్నీ ఉన్నవాడే కేసీఆర్ ఒక ఉద్యమం ప్రజల్లోకి వెళ్ళిందంటే దాన్ని ఆపేవాడే ఉండడు.ఆ ప్రజల్లోకి తీసుకెల్లేవాడికోసం తెలంగాణా ఎదురుచూసింది.జయశంకర్ సార్ చెప్పినట్టు కేసీఆర్ మాత్రమే ఈ ఉద్యమాన్ని విజయవంతంగా నడిపించగలడు అని సర్ అన్నడు. ఉద్యమం చల్లారుతుందనుకుంటున్న ప్రతీసారీ రాజీనామాలు,లేదా ఇంకోరూపంలో ఉవ్వెత్తున ఎగిసిపడేలా చేసాడు.గల్లీల అరిస్తే డిల్లీ పీఠం కదిలేలా చేసాడు.యావత్ తెలంగాణా ను ఏకం చేసిండు.ప్రాణత్యాగానికి సైతం సిద్దపడిండు.డిల్లీలో గడపగడపకు తిరిగి తెలంగాణా తల్లి సంకెళ్ళను తెంపిండు. అలాంటి వ్యక్తి తెలంగాణాను నాశనం చేస్తాడు అనుకోవడం మూర్కత్వం తప్ప ఏమవుతుంది.. కొందరు మూర్కశిఖామనుల ముఠా రాష్టంల మోపైంది.ఉద్యమ సమయాన ఎమ్మెల్యే సీటు ,మంత్రి పదవిపోతే మేం బ్రతకలేమని ఉద్యమాన్ని అణచివేయజూసిర్రు. అన్ని తెలిసిన ఓ మేదావి అమెరికా ఇమానం ఎక్కిదిగంగనే ఇగురం తప్పిండు.మన ఇంటి కూర వద్దని పక్కింటి కూరకు ఆశపడ్డడు.. బాగు చేస్త జనాన్ని ఉద్దరిస్త అని మూర్కుల ముఠాను వెంటేసుకిని టెంటేసుకుని ఆడొకన్ని ఆడొకన్ని పట్టుకుని తెలంగాణాను ఆగం పట్టింస్తండు ఆ మేదావి.. సుదీర్ఘ లక్ష్యం పద్నాలుగేండ్ల ఉద్యమ ప్రస్థానం కేసీఆర్ ఎక్కడా రాజీపడలే,తన జీవితమంతా తెలంగాణా కోసమే గడిపిండు.తన ప్రతీ కదలిక తెలంగాణా కోసమే జరిపిండు. ఒక బక్కమనిషి పోరాటం యావత్ ప్రపంచాన్నే తెలంగాణా వైపు చూసేలా చేసింది అలాంటి గొప్ప మనిషి తాను పోరాడి సాదించిన తెలంగాణాను ఆగంపట్టిస్తడా అసలు అలా వాదిస్తున్న ఈ మూర్కుల ముఠాకు బుద్దుందా..!!

విమర్శలు ఆయనకు కొత్తకాదు.బహూషా ఈ దేశంలో ఈయనకున్నంత మంది శత్రువులు (రాజకీయంగా)ఎవ్వరికి ఉండకపోవచ్చు.తెల్లారిలేస్తే కేసీఆర్ నే వారి టార్గెట్ .ఐతే ఈ విమర్శ అనేది కొంచెం వివరణాత్మకంగా ఉండాలి కానీ ఈ మూర్కుల ముఠా చేసే విమర్శలు అర్దం పర్దం లేనివి.ఒక ఆరోపణ చేస్తరు దాన్ని నిరూపించరు. అడ్డదిడ్డంగా మాట్లాడుతరు తెలంగాణ సాధించిన వ్యక్తి గురించి మాట్లాడేటప్పుడు కొంత విజ్ఞత అవసరం.ఆ విజ్ఞతను కోల్పోయి వికృత చేష్టలతో మూర్కులుగా మిగిలిపోతున్నరు. ఎవరో చెప్పేది కాదు కేసీఆర్ ఏంటో చరిత్ర చెబుతుంది. ఆయన్ను ఎంత అణగదొక్కాలని చూస్తే అంతకు రెట్టించిన వేగంతో పైకి లెస్తడు.. ఇది చరిత్ర చెబుతున్న నిజం...

## రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం

- ఎంపిటిసిల ఫోరం మాజీ అధ్యక్షుడు

**జయభేరి, వర్గల్, మర్చి 12 :**

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ సేవా సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని వర్గల్ ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ అన్నారు.

రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ హైదరాబాద్ వారి మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో 82,400రు సమకూర్చారు.. వర్గల్ మండలం నాచారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు మిని వాటర్ ప్లాంట్, విద్యార్థులకు యూనిఫామ్ అందజేశారు.




ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ వి బాలకోట రెడ్డి, లక్ష్మి, విజయలక్ష్మి, రాంప్రసాద్ రాజకిషన్, డాక్టర్ బాలకోటయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమారాణి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదలకు సైతం.. కార్పొరేట్ వైద్యం

- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ
- ప్రభుత్వ వైద్యంపై సర్కార్ ప్రత్యేక దృష్టి
- డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి

**జయభేరి, గజ్వేల్, మార్చి 12 :**



ప్రభుత్వ వైద్యంపై సర్కార్ ప్రత్యేక దృష్టిసారిస్తుండగా, పేదలకు సైతం కార్పొరేట్ వైద్యం అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ లో పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పెంపుతో పేదల నుండి సంతోషం వ్యక్తం అవుతుండగా, సీఎం రిలీఫ్ ఫండ్ పరిహారంతో పేదలు కార్పొరేట్ వైద్యం పొందేందుకు వీలు కలుగుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో ఖాళీ పోస్టులను భర్తీ చేయడంతో పాటు రోగులకు మౌలిక వసతుల కల్పనపై మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టి సారించి చక్కటి ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. అంతేగాకుండా వైద్యులు, వైద్య సిబ్బందిలో మార్పు తెచ్చే విధంగా ఆకస్మిక తనిఖీలు చేపడుతూ ప్రక్షాళన చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని వివరించారు. గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన పలువురికి మొహమ్మద్ అబిద్ 60000 రూపాయలు, ఏడేళ్లి శ్రీనివాస్ 50,000, రెడ్డిగారి మల్లారెడ్డి 60,000, గడ్డం మల్లేశం 60,000, బండి శ్రీకాంత్ 60,000, గార్లకి సీఎంఆర్ఎఫ్ చెక్కులను సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, సుఖేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి,యాదగిరి,పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, నేతలు గుంటూకు శ్రీనివాస్, జంగం రమేష్ గౌడ్, అస్గర్, జగ్గయ్యగారి శేఖర్, వూడెం శ్రీనివాస్ రెడ్డి, దప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వయంపాలన దినోత్సవం

**జయభేరి, వర్గల్, మార్చి 12 :**

వర్గల్ మండలం, తునికి ఖల్సా ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయంపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.కృష్ణమోహనరావు మాట్లాడుతూ నేటి పిల్లలే రేపటి భావి భారత పౌరులు దేశ భవిష్యత్తు క్లాస్ రూమ్ లోనే నిర్మితమవుతుందని పాఠశాలల నుండి ఉన్నత, అత్యున్నతమైన మానవ విలువలతో బయటకు పోయిన విద్యార్థులు దేశ భవిష్యత్తు నిర్మిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కె. ప్రణవి, ఎంఈఓ అర్చన,ఎంఎన్ఓ గా వైష్ణవి, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులుగా ఐశ్వర్య, ఉపాధ్యాయులుగా లోకేష్, లాస్య, వికాస్, కౌశిక్, జస్వంత్, మహెక్, శిరీష, అభిలాష్, మోసిన్, పొలాలు మరియు అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యాయులు పులి రాజు, వి మంజుల రెడ్డి,సిహెచ్.విమల, కె. రుక్మిణి, ఏ.శ్రీనివాసు పర్యవేక్షించి బహుమతులు అందజేశారు.

## ఆదర్శ మహిళకు సన్మానం చేసిన మ్యాకల కనకయ్య




**జయభేరి, గజ్వేల్, మార్చి 12 :**

రాష్ట్ర ఆదర్శ మహిళ అవార్డు జగదేవపూర్ ముదిరాజ్ సంఘం మండల మహిళా అధ్యక్షురాలు కొన్నే జయమ్మ ముదిరాజ్ కు వచ్చిన సందర్భంగా బీసీ సెల్ మర్కుక్ మండల అధ్యక్షులు ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మ్యకల కనకయ్య ముదిరాజు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రాగుల రాజు ముదిరాజ్, మండల ఉపాధ్యక్షుడు రొయ్యల కర్ణాకర్ ముదిరాజ్ , మండల యూత్ ప్రధాన కార్యదర్శి తిగుళ్ల బాలకిషన్ ముదిరాజ్, మరియు ప్రభాకర్ వెంకటేశులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి అండగా ఉంటాం

- డిసిసి అధ్యక్షుడు



**జయభేరి, గజ్వేల్, మార్చి 12 :**

ఆర్అండ్ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామానికి చెందిన నాయని మల్లేశం తండ్రి కిష్టయ్య గత 20 సంవత్సరాలుగా గజ్వేల్ ప్రాంతంలో చిరు వ్యాపారం నడుపుకుంటూ దాబా మల్లేషముగా గుర్తింపు పొందాడు. అతని స్వగ్రామం ఏటిగడ్డ కిష్టాపూర్ వారి తల్లిదండ్రులు అన్న ఆ గ్రామంలోనే ఉంటారు ఇటీవల నిర్మించిన మల్లన్న సాగర్ ప్రాజెక్టు కోసం తనకు వారసత్వంగా వచ్చిన ఇల్లు పొలము జాగా అన్ని పోవడంతో ఇక్కడ వ్యాపారం దెబ్బతిని పెట్రోల్ బంకులో కార్మికునిగా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు.అతనికి రావలసిన ఆర్అండ్ఆర్ ప్యాకేజీ నష్టపరిహారం చెక్కుల రూపంలో అధికారులు ఇచ్చినారు. వాటిని బ్యాంకులో డిపాజిట్ చేయగా చెక్కులు చెల్లవని బ్యాంక్ అధికారులు చెప్పినారు ఆ చెల్లని చెక్కులను తీసుకొని చెల్లె విధంగా చెక్కులు ఇవ్వాలని కలెక్టర్ కార్యాలయం చుట్టూ గ్రామ ప్రజాప్రతినిధుల చుట్టూ తెలిసిన ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతూ నాకు ప్యాకేజీలు రావాలని ఎన్నిమార్లు ఎంత మందిని అడిగిన రాకపోవడంతో ఇటీవల గత కొన్ని రోజుల నుండి తీవ్ర నిరాశకు లోనై మనోవేదనకు గురై ఆరోగ్యం క్షీణించి చనిపోయినారు.ఇట్టి విషయం తెలుసుకున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి వారి కుటుంబ పరిస్థితి ముంపు బాధితుల పరిస్థితి వివరించి ఆ కుటుంబాలను ఆదుకునే విధంగా మీరు చర్యలు తీసుకోవాలని కోరగా నర్సారెడ్డి సానుకూలంగా స్పందించారు ఇప్పటికైనా ముంపు బాధిత కుటుంబాలకు రావలసిన ప్యాకేజీలు నష్టపరిహారాలు చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్ చేసినారు.

## జాతర పోస్టర్లు.. కరపత్రములను విడుదల



**జయభేరి, చింతపల్లి :**

తీదేడు గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వార్షిక (జాతర)బ్రహ్మోత్సవముల పోస్టర్లను, కరపత్రములను విడుదల చేసిన తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ధరణిపతి రమణా రావు, పూజారి సురభి కృష్ణామూర్తి, ప్రత్యేక అధికారి శేఖర్ ఈరోజు తీదేడు గ్రామంలో పోస్టర్లు,కరపత్రములను విడుదల చేసారు. ఈకార్యక్రమంలో కొరివి యాదగిరి, దాసరి శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శి అశోక్ ,సోనాగంటి కృష్ణామా చారి, మర్రు రామారావు, ఐతమోని మల్లయ్య, ఉడుత లింగయ్య, వలమోని వెంకటయ్య, మునగాల అశోక చారి, సందే లక్ష్మయ్య, మొరుపోజు లక్ష్మీపతి, మునగాల రవి, సోనాగంటి అనంత చారి, అంకం చెన్నయ్య, బొడ్డు గణేష్, పంగ సత్తయ్య, రాములు,సాయిలు,నారయ్య,, ఇద్దయ్య, మహేష్, ఈశ్వరయ్య, నర్సింహ గ్రామ ప్రజలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పోచారం కమిషనర్ వీరారెడ్డి ఆడిందే ఆటా.. పాడిందే పాట..

- కమిషనర్ వీరారెడ్డి ఆగడాలకు అంతే లేదా..
- అందినకాడికి దండుకోవడమే కమిషనర్ పనివిధానం..
- చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు..!?
- చర్యలు తీసుకుంటారా.. లేదా? ప్రశ్నిస్తున్న స్థానిక ప్రజాసంఘాలు..

**జయభేరి, పోచారం, మార్చి12 :**






పోచారం ఇంకా అభివృద్ధి చెందినా.. ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు, అక్రమ కట్టడాలు ప్రభుత్వంలో ఖజానా లేదంటూ కసరత్తు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి. ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని ఏమాత్రం లెక్కచేయకుండా డోంట్ కేర్ అంటూ కాలయాపన చేస్తున్న పోచారం మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి..
ఇందుకు నిదర్శనమే ఐటీ పోచారంలో జరుగుతున్న ఈ భారీ అక్రమ షెడ్డు నిర్మాణమే సాక్ష్యం..? ప్రభుత్వ అనుమతులు ఉంటే ఖజానా వచ్చేది. కానీ ఇక్కడ అలా కాదు..? ఎక్కడ చూసినా.. అధికారులకు ముడుపులు ఇవ్వాలి. అడ్డదారిలో అనుమతి పొందాలి.. ఇలా ఐతే ఇక అభివృద్ధి జరిగినట్టేనా.. కమీషనర్..? అక్రమ నిర్మాణాలపై ప్రశ్నించే గొంతులను సైతం అనుచివేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న పోచారం మున్సిపల్ కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారా.. లేదా..? అక్రమ నిర్మాణాలపై ప్రశ్నిస్తే సెటిల్మెంట్ చేసుకుంటావా.. పనులు ఆపమంటావా.. అంటూ బహిరంగంగానే చెబుతున్న కమిషనర్ ఇలాంటి వాళ్ళు ఉన్నన్ని రోజులు ప్రభుత్వ ఖజానాకి తూట్లు పడడం ఖాయం అంటున్న స్థానిక ప్రజలు.. నాయకులు.. ప్రజా సంఘాలు. పోచారం మున్సిపల్ కమిషనర్ చేస్తున్న అక్రమ దండుకోవాలపై తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోతే పై అధికారులకు తెలియజేయాల్సి ఉంటుందని స్థానికులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.



## ఘనంగా పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవాలు

- వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, వజ్రేష్ యాదవ్

**జయభేరి, మార్చి 12:**



శామీర్ పేట లో పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవాలు అంగరంగ వైభోగంగా జరిగాయి. ఈ జాతర వేడుకల్లో భాగంగా అమ్మవారికి బోనాల ఊరేగింపు అట్టహాసంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గణపతి పూజ, శివ కళ్యాణం, అమ్మవారి కళ్యాణం, హోమం, జాతర తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కాగా ఈ వేడుకల్లో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, పీసీసీ నియోజక వర్గ ఇంచార్జీ వజ్రెశ్ యాదవ్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంతో భక్తి శ్రద్ధలతో జాతర వేడుకలు నిర్వహించడం సంతోషకరమని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్‌గౌడ్, కట్టమైసమ్మ కమిటీ చైర్మన్ మహేందర్‌యాదవ్ పెద్దమ్మతల్లి ఆలయ కమిటీ చైర్మన్ ప్రసాద్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి శాగంటి రమేశ్ ముదిరాజ్, కోశాధికారి పద్మారావు, సొసైటీ వైస్ చైర్మన్ ఐలయ్య, మాజీ జడ్పీటీసీ అనిత లాలయ్య, మాజీ సర్పంచ్ కిశోర్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు సాయిబాబు, రేణుకమహేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షుడు వై ఎస్ గౌడ్, హనుమాన్‌దాస్, చాంద్‌పాషా, వెంకట్‌రెడ్డి, ఆనంద్, నవీన్, పవన్, సత్యనారాయణ, యాదగిరి, రాజు, ఇర్ఫాన్, మధుసూదన్ రెడ్డి, భాస్కర్, శేఖర్, రాజు, బద్రీ వార్డు సభ్యులు, ముదిరాజ్ సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

- అచ్చాయిపల్లి, దాసరపల్లి లో సీసీ రోడ్డు నిర్మాణ పనులుకు ప్రారంభం
- మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి

**జయభేరి, ములుగు, మార్చి 12 :**



కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యంమని గజ్వేల్ మాజీ శాసన సభ్యుడు తూకుంట నర్సారెడ్డి దీమావ్యక్తం చేశాడు. బుధవారం మండల పరిధిలోని అచ్చాయిపల్లి, దాసర్లపల్లి తండా గ్రామాల్లో జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యుడు సలిం కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు తమ్మళ్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ప్రభాకర్ గుప్త కరుణాకర్ గౌడ్, బూరం గణేష్ యాదవ్,శ్రీధర్ రెడ్డి లతో కలిసి నర్సారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా నూతనంగా అచ్చాయిపల్లి కీ 5 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించకున్న సిసి రోడ్డు పనులకు పూజలు చేశారు. అదేవిధంగా తండాకు 5 లక్ష రూపాయాలతో నిర్మించిన సిసి రోడ్డుని ప్రారంభించారు. వారు అచ్చాయిపల్లి లో లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని అందజేశారు. నర్సారెడ్డి మాట్లాడుతూ నాటికి నేటికి గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. గత ప్రభుత్వంతో పల్లె ప్రగతి పేరి గ్రామాల్లోలకు మొట్టిన అవి నామ మాత్రంగానే జరిగాయని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఎలాంటి అవకతవకలు తావివ్వకుండా పకడ్బందిగా పనులను చేబట్టి ప్రభుత్వం పూర్తి చేస్తుందని నర్సరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసర్లపల్లి మాజీ సర్పంచ్ సత్యనారాయణ, సర్పాహల్ మాజీ సర్పంచ్ ముల్లేష్ యాదవ్, సీనియర్ నాయకులు రవీందర్, రమేష్ యాదవ్, ఏకాంబర్ రెడ్డి రాజు గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## శామీర్ పేట చెరువులో పడి వ్యక్తి మృతి

- ఆర్థిక లావాదేవీలే మృతికి కారణమని పోలీసుల ప్రాథమిక నిర్ధారణ
- మృతుడు బహదూర్ పల్లి కి చెందిన వ్యక్తిగా గుర్తింపు

**జయభేరి, మార్చి 12:**

చెరువులో ఓ వ్యక్తి మృతదేహం లభ్యం అయింది. ఈ సంఘటన మేడ్చల్ జిల్లా శామీర్ పేట చెరువు వద్ద చోటు చేసుకుంది. శామీర్ పేటలోని పెద్ద చెరువులో బుధవారం సాయంత్రం ఓ వ్యక్తి మృతదేహం తేలియాడింది. ఈ విషయమై స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గజ ఈతగాళ్ల సాయంతో మృతదేహన్ని వెలికి తీశారు. కాగా మృతుడు బహదూర్ పల్లి లోని ఇందిరమ్మ కాలనికి చెందిన భీమానాతి రాజ శివకుమార్ (37) గా పోలీసులు గుర్తించారు. మృతుడు ఈ నెల 8 న విధులకి అని వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో అతని భార్య దుండిగల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేశారు. అయితే ఆర్థిక ఇబ్బందుల వల్ల అతను ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వారు వెల్లడించారు.


## వాగులోకి నీటిని విడుదల చేయండి

- గజ్వెల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



**జయభేరి, గజ్వేల్, మార్చి 12 :**

గజ్వేల్ మండలంతో పాటు దుబ్బాక నియోజకవర్గం, సిరిసిల్ల నియోజకవర్గం లోని పలు గ్రామాల రైతులకు వరప్రధాయని అయిన కూడవెల్లి వాగులోకి వెంటనే నీటిని విడుదల చేయాలని గజ్వెల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ కోరారు. కూడవెల్లి వాగు పరివాహక ప్రాంతం పొడవునా వేలాది ఎకరాల్లో వరి నాట్లు వేయడం జరిగిందని అన్నారు. పంట పొట్టకొస్తున్న ఈ దశలో నీటి వినియోగం ఎక్కువగా ఉంటుందని కావున నీళ్లకోసం రైతులు ఆశగా ఎదిరి చూస్తున్నారని అన్నారు. గత మూడు నాలుగు సంవత్సరాలుగా రైతులు కోరిన వెంటనే అప్పటికప్పుడు కొడకండ్ల వద్ద కాలువ తవ్వి కూడవెల్లి వాగులోకి నీళ్లు విడుదల చేయడం జరిగిందని అన్నారు.వాగులో నీళ్లు ఇంకిపోవడంతో వాగునీటి మీద ఆధారపడి పంట వేసుకున్న రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని అన్నారు. రాష్ట్ర ఇరిగేషన్ శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు వెంటనే అనుమతి ఇచ్చి వాగులోకి నీళ్లు విడుదల చేయాలని కోరారు. వాగులోకి నీళ్లు విడుదల చేయడం ద్వారా పరివాహక ప్రాంత రైతులకే కాకుండా అనేక గ్రామాల్లో భూగర్భ జలాలు కూడా రీఛార్జ్ అయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. అధికారులు, మంత్రి గారు చొరవ చూపి వెంటనే నీటిని విడుదల చేయాలని లేని పక్షంలో రైతంగం పక్షాన పోరాడతామని హెచ్చరించారు.



## ‘రూ.197 కోట్లా?.. ఇది కేవలం ఆరంభమే’..

విజయ్ ఆంటోనీ హీరోగా తెరకెక్కుతున్న 25వ సినిమా ‘భద్రకాళి’. అరుణ్ ప్రభు దర్శకుడు. త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా ప్రచారంలో భాగంగా బుధవారం టీజర్‌ను విడుదల చేసింది చేశారు. ‘రూ.197 కోట్లా?.. ఇది కేవలం ఆరంభమే’ అనే డైలాగుతో ఆసక్తి కరంగా సాగింది టీజర్. రాజకీయ వ్యవస్థ నేపథ్యంలో రూపొందిన ఈ సినిమాలో హీరో పాత్ర గ్యాంగ్‌స్టర్‌తోపాటు మరికొన్ని కోణాల్లో కనిపించనున్నట్టు తెలుస్తోంది.



## రెచ్చిపోయిన క్రేజీ బ్యూటీ..

సీరత్ కపూర్.. ఈ క్రేజీ భామ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. శర్వానంద్ హీరోగా నటించిన రన్ రాజా రాజా రన్ సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది సీరత్ కపూర్. ఆతర్వాత ఈ అమ్మడు బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో మెప్పించింది. ఆతర్వాత తెలుగులో ఎక్కడా కనిపించలేదు ఈ చిన్నది. రన్ రాజా రన్ సినిమా తర్వాత కొన్ని సినిమాలు చేసింది..కానీ.. ఈ ముద్దుగుమ్మకు అనుకున్నంతగా గుర్తింపు రాలేదు. దీంతో అవకాశాలు సైతం తగ్గిపోయాయి. అయితే ఈ హీరోయిన్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ అయ్యింది. 2015లో సందీప్ కిషన్ నటించిన టైగర్ చిత్రంలో నటించింది. ఇక ఆ తర్వాత కొలంబస్, రాజు గారి గది 2, టచ్ చేసి చూడు, ఒక్క క్షణం చిత్రాల్లో నటించింది. అయితే ఈ సినిమాలన్ని బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్స్ కాగా.. ఈ అమ్మడుకు మాత్రం మంచి క్రేజ్ వచ్చింది. ఆ తర్వాత మరో సినిమాలో కనిపించలేదు. ఆమె చివరిసారిగా మా వింత గాధ వినుమా సినిమాలో నటించింది. ఇక ఇటీవల హిందీలో మారిచ్ అనే క్రైం థ్రిల్లర్ లో నటించింది. సీరత్ కపూర్ కేవలం నటి మాత్రమే కాదు.. మంచి డాన్సర్ కూడా.. బాలీవుడ్ ఇండస్ట్రీలో కొరియోగ్రాఫర్ గా చేసిన సీరత్ కపూర్.. ఆ తర్వాత నటనపై ఆసక్తితో హీరోయిన్ గా అడుగుపెట్టింది. ఇదిలా ఉంటే.. తాజాగా ఆమె షేర్ చేసిన లేటేస్ట్ గ్లామర్ ఫోటోస్ వైరలవుతున్నాయి. ఈ ఫోటోలకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు.



## క్రేజ్ మాత్రం బీభత్సం..

శోభితా ధూళిపాళ్ల.. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తర్వాత మోడలింగ్ రంగంలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత మోడలింగ్ నుంచి సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఫెమినా మిస్ ఇండియా 2013 పోటీలో పాల్గొని ఫెమినా మిస్ ఇండియా ఎర్త్ 2013 టైటిల్‌ను గెలుచుకుంది. మిస్ ఎర్త్ 2023 పోటీలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడానికి ఆమె వెళ్ళింది. 2016లో, అనురాగ్ కశ్యప్ దర్శకత్వం వహించిన సైకలాజికల్ క్రైమ్ థ్రిల్లర్ చిత్రం రామన్ రాఘవ్ 2.0తో ఆమె బాలీవుడ్‌లో అడుగు పెట్టింది. తెలుగు, తమిళం, మలయాళ చిత్రాల్లోనూ నటిస్తుంది. తమిళంలో మణిరత్నం దర్శకత్వం వహించిన పొన్నీస్ సెల్వన్‌లో వనతి పాత్రను పోషించింది. ఇది ఆమెకు తొలి తమిళ చిత్రం. సినిమాల్లోనే కాకుండా వెబ్ సిరీస్ కూడా చేస్తుంది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో విడుదలైన మేడ్ ఇన్ హెవెన్ అనే వెబ్ సిరీస్‌లో శోభితా ధూళిపాళ తన పాత్రతో మంచి ప్రశంసలు అందుకుంది. హిందీలో ప్రముఖ నటీనటులతో జోడీ కట్టిన శోభితా.. దుల్కర్ సల్మాన్ సరసన ‘గురుబ్’ సినిమాతో మలయాళ చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టి భారీ విజయాన్ని అందుకుంది. ఈ బ్యూటీ ఇన్ స్టాలో చాలా యాక్టివ్. ఇందులో ఆమెకు 5.1మిలయన్స్ ఫాలోవర్స్ ఉన్నారు. ఇటీవలే ఈ అమ్మడు అక్కినేని నాగచైతన్యను వివాహం చేసుకున్న విషయం తెలిసిందే..



## అరాచకంరా సామీ..! మరీ ఇంత బోల్డ్ సినిమానా..!!

థియేటర్స్ లో కొత్త సినిమాలు సందడి చేస్తుంటే ఓటీటీలో ప్రతి శుక్రవారం పదుల సంఖ్యలో సినిమాలు విడుదలవుతూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ప్రతి శుక్రవారం పదుల సంఖ్యలో సినిమాలు, వెబ్ సిరీస్ లు ఓటీటీలోకి అడుగు పెడుతున్నాయి. వీకెండ్స్ లో ప్రేక్షకులు ఓటీటీలతో ఫుల్ టైం పాస్ చేస్తున్నారు. ఇక ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు రకరకాల జోనర్స్ లో సినిమాలు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా రొమాన్స్, థ్రిల్లర్, క్రైమ్ మిస్టరీ మూవీస్ కు ఓటీటీల్లో మంచి డిమాండ్ ఉంది. అలాంటి సినిమాలకే ప్రేక్షకులకు ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. దాంతో ఓటీటీ సంస్థలు కూడా అలాంటి సినిమాలనే ఎక్కువ అందుబాటులో ఉంచుతున్నాయి. ఇక ఇప్పుడు ఓటీటీలో ఓ రొమాంటిక్ సినిమా రచ్చ లేపుతోంది. రొమాంటిక్ సినిమా అంటే అంతా ఇంతా కాదు..బోల్డ్ సీన్స్ కు కొదవే లేదు. ఈ రొమాంటిక్ సినిమా ఓ హిస్టారికల్ స్టోరీతో తెరకెక్కించారు. ఈ సినిమాలో భారత్, పాకిస్తాన్ మధ్య ఒక సరిహద్దు గీయాలని అధికారులకు ప్రభుత్వం ఆదేశిస్తుంది. అయితే ఆ సరిహద్దు ప్రాంతంలో ఓ బ్రోతల్ హౌస్ ఉంటుంది. దానిని ఖాళీ చేయాలని అక్కడ ఉన్నవారిని అధికారులు ఆదేశిస్తూ నోటీసులు ఇస్తారు. అయితే ఆ బ్రోతల్ హౌస్ ఓనర్ మాత్రం దానిని తిరస్కరిస్తుంది. ఆ ఇల్లు భవనాన్ని ఖాళీ చేయను అని తెగేసి చెప్తుంది.

అయితే ఆమె తన దగ్గర ఉన్న వేశ్యలను ఓ రాజు దగ్గరకు పంపుతూ ఉంటుంది. తన దగ్గరకు వచ్చిన వేశాలను మొదటిగా ఆ రాజు దగ్గరకే పంపుతుంది. అయితే ఆ భవనాన్ని కూల్చకుండా ఉండేలా చేయమని ఆ రాజునూ కోరుతుంది ఆ బ్రోతల్ హౌస్ ఓనర్. కానీ ఆ రాజు నేనేం చేయలేను అంటూ చేతులెత్తేస్తాడు. దాంతో ఆమె ఇది మీకు సరిహద్దు కావొచ్చు కానీ ఇది నా ఇల్లు ఇదే నా దేశం అంటూ తన దగ్గరున్న వేశ్యలతో కలిసి పోరాటానికి దిగుతుంది. ఆతర్వాత ఏం జరిగింది.? ఆమె పోరాటం ఫలించిందా.? అధికారులను ఆమె ఎలా ఎదుర్కొంది అనేది సినిమాలో చూడాల్సిందే. ఈ సినిమా పేరు రాజ్‌కహిని. బెంగాలీలో తెరకెక్కిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. అంతేకాదు ఐఎమ్‌డీబీ నుంచి 7.2 రేటింగ్ సాధించింది. ఇప్పుడు మూడు ఓటీటీల్లో అందుబాటులో ఉంది ఈ సినిమా. అమెజాన్ ప్రైమ్, జియోహాట్‌స్టార్ (డిస్నీ ప్లస్ హాట్‌స్టార్), సన్ ఎన్ఎక్స్‌టీలో రాజ్‌కహిని ఓటీటీ స్ట్రీమింగ్ అవుతోంది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com